
DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, అక్టోబర్ 20 2025



# దీపం.. జ్ఞానరూపం

- చిన్న.. పెద్దా తేడా లేకుండా హిందువులు ఉత్సాహంగా జరుపుకునే పండుగ.
- ప్రతి ఇల్లు, ప్రతి వీధి, ప్రతి దేవాలయం దీపాలతో కళకళలాడే రోజు.
- ఇది నిజానికి 5 రోజుల పండుగ.
- ఈ దీపావళి పండుగ ఆశ్వయుజ బహుళ త్రయోదశి రోజు ప్రారంభమై కార్తీక శుద్ధ విదియ రోజుతో ముగుస్తుంది.
- ఈ 5 రోజులు పండుగ జరుపుకుంటేనే దీపావళి పండుగను పూర్తిగా జరుపుకున్నట్టు లెక్క. .

## దీపావళి పండుగ అంటేనే దీపోత్సవం....

దీపావళి... హృదయ దీపాల్ని వెలిగించుకోవాల్సిన సమయం. అంతరంగాల్లోని అసుర చీకట్లను వదిలించుకోవాల్సిన సందర్భం. చుట్టూ ఉన్న జీవితాలకు ప్రేమ కాంతిని పంచాల్సిన సుదినం. చీకటి నుంచి వెలుతురు వైపుగా మనం ప్రారంభించే ప్రయాణంలో... నరకుడి స్వభావం ఒక ప్రమాద హెచ్చరిక, సత్యభామ విజయం ఓ మార్గసూచి. భూగోళానికి ఎవరో కాటుక పూసినంత చీకటి. సూర్యచంద్రుల్ని ఎక్కడో దాచినంత చీకటి. నక్షత్రాల్ని ఏ దుష్టశక్తులో చిదిమేసినంత చీకటి. ఆ తమస్సును చీల్చుకుంటూ, తిమిరంపైన సమరానికి బయల్దేరింది శ్రీకృష్ణ సమేత సత్యభామ.

2 లో

మంగపేట అక్టోబర్ 18(డిడి9వార్త)



# అంతా అవినీతి మయం..

- ఏసీబీ దాడులు జరిగినా పద్ధతి మార్చుకోని అధికారులు..
- రాష్ట్రవ్యాప్తంగా అందరిదీ అదే తంతు..
- సోషల్ మీడియాతో చైతన్యవంతులైన ప్రజలు..
- అన్యాయం జరిగితే ఏసీబీని ఆశ్రయిస్తున్న బాధితులు



3 లో



తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం జరిగిన ఏసీబీ దాడులు మరోసారి అవినీతి బాగోతాలను బయటపెడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణాశాఖ ఆర్టీఏ చెక్ పోస్ట్‌లపై ఏసీబీ ఆఫీసర్లు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులు ముఖ్యంగా సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి ఆదిలాబాద్, కామారెడ్డి, కొమరం భీమ్, మహబూబ్నగర్, ఖమ్మం తదితర జిల్లా అంతర్రాష్ట్ర సరిహద్దుల ఆర్టీఏ చెక్ పోస్ట్‌లపై జరిగాయి. ముఖ్యంగా చీరాగ్ పల్లి మండలం, మాడ్గి, అశ్వారావుపేట, సలాబత్ పూర్, వాంకిడి మొదలైన స్థలాల్లో సోదాలు నిర్వహించారు. ఆర్యవవాహిక చర్యల్లో అధికారులు ప్రైవేట్ వ్యక్తుల నుండి వాహనదారుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్న నగదు, అనధికార రుసుములను స్వాధీనం చేసుకున్నారు. . ఈ సోదాలు పండగ దీపావళి సందర్భంగా ఇండ్ల నుంచి బయటి రాష్ట్రాలకు వాహన రాకపోకలు ఎక్కువగా ఉండే నేపథ్యంలో నిర్వహించబడ్డాయి. ఈ దాడులతో వాహనాలపై నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న అవినీతి పై చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తోంది.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 19, డిడి9 వార్త

# 'ఇసుక లారీలను ఆపాలి, రోడ్లు వేయాలి'

- తూరుబాక, కన్నయ్యగూడెం ప్రజలు ధర్నా
- తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్

3 లో



# గిరిజన 'గైడ్' రాహుల్... గిరి ప్రగతికి 'కెరీర్ గైడెన్స్' సక్సెస్ మంత్రం



- యువ ఐఏఎస్ రాహుల్ మాస్టర్ ప్లాన్
- రాష్ట్రస్థాయిలో గుర్తింపు, అన్ని విద్యాసంస్థల్లో పాటింపు
- గిరిజన అభ్యున్నతికి ఐటీడీఏ పీఓ కృషి, ₹1.42 కోట్ల నిధులతో పీఎంశ్రీ స్కూళ్లలో అమలు
- కెరీర్ గైడెన్స్‌పై పీఓ తాజా ఆదేశాలు, ప్రతినెల రెండు శుక్రవారాల్లో అవగాహన తరగతులు

4 లో

# దీపం.. జ్ఞానరూపం

## దీపావళి పండుగ అంటేనే దీపోత్సవం....



### నరకాసురుడు... చీకటి ఏలిక.

అంధకారం... వెలుతురును భరించలేదు, కాంతి ఉనికిని కాసేపైనా తట్టుకోలేదు.
ఆ అక్కసు కొద్దీ, నరకుడు భామాదేవిని అనరాని మాటలన్నాడు. అబల చేతులు ఆయుధాల్ని సైతం పైకెత్తలేవని గేలి చేశాడు. బాలవంటూ, బేలవంటూ ఎగతాళి చేశాడు. అప్పటికే, పోరాడి అలసిన కృష్ణమూర్తికి కాస్తంత విశ్రాంతినిచ్చి... తానే యుద్ధం చేసింది సాత్రాజితి. శరపరంపరతో నరకుడికి నరకం చూపింది. కాసేపటికి, కృష్ణుడు కొత్త ఉత్సాహంతో బరిలోకి దిగాడు. సుదర్శన చక్రంతో అసురుడిని అంతం చేశాడు. ఆ శుభవార్త తెలియగానే 'దీపం కుర్యాత్... దీపం కుర్యాత్... దీపాలు వెలిగించండి, దీపాలు వెలిగించండి' అని ముల్లోకాలకూ పిలుపునిచ్చారు దేవతలు. నరకుడి భయంతో చీకటి కొంపల్లో తలదాచుకున్న సామాన్య జనం... ఆ మాట వినిపించగానే, ఆనందంగా దీపాలు వెలిగించారు.

### ఇది... భాగవత 'దీపావళి'.

**'రాముడొస్తున్నాడు'...**
**'సీతారాములొస్తున్నారు'...**
పద్నాలుగేళ్ల తర్వాత, కోసల దేశానికి చీకటి రోజులు తొలగిపోయాయి. ఎటు చూసినా ఆనందం తాండవిస్తోంది. విజయదశమి నాడు లంకలో రావణ సంహారం పూర్తయిపోయింది. వెంటనే, విభీషణుడి పట్టాభిషేకమూ జరిగిపోయింది. తిరుగు ప్రయాణానికి ఏర్పాట్లు మొదలైపోయాయి. ఆ తీపి కబురు అయోధ్యకు అందింది. సీతారాముల రాక కోసం... జనం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ముంగిట్లో ముగ్గులు వేశారు. ద్వారాలకు తోరణాలు కట్టారు. వీధుల్ని అందంగా అలంకరించారు. అంతలోనే, ఆకాశంలో మెరుపు. చుక్కల్ని దాటుకుంటూ, మబ్బుల్ని చీల్చుకుంటూ పుష్పక విమానం రాచవీధిలో దిగింది. ఆ సందడికి పౌరులంతా పరుగుపరుగున వచ్చారు. 'మా రామయ్య... మానవజాతికి దారిదీపం!' అంటూ ఆనందబాష్పాలు రాల్చారు. 'మా సీతమ్మను... చిదిమి దీపం పెట్టుకోవచ్చు' అని మురిసిపోయారు. అమావాస్యనాడూ సంపూర్ణ చంద్రోదయం జరిగినట్టు... గడప గడపలో, వీధి వీధిలో, రాజ్యమంతటా దీపాలంకరణలే.

### ఇది... రామాయణ 'దీపావళి'.

ఉద్దాలకుడు... మహా రుత్వికుడు. విశ్వజిత్ అనే యాగాన్ని తలపెట్టాడు. సూర్యాస్తమయంలోపు యజ్ఞకర్త తన సకల సంపదల్నీ సజ్జనులకు దానం చేయాలన్నది నియమం. ఆ క్రతువును ఆసక్తిగా గమనిస్తున్న పసివాడైన నచికేతుడు తండ్రి దగ్గరికెళ్లి 'నాన్నా! నేనూ మీ సంపదనేగా! నన్నెవరికి దానం చేస్తారూ?' అని అమాయకంగా అడిగాడు. పని ఒత్తిడిలో ఉన్న ఉద్దాలకుడు 'నిన్ను యముడికి ఇచ్చేశాను. వెళ్లిపో...' అంటూ కసురుకున్నాడు. ఆ మాట నిజమేనని భావించాడు నచికేతుడు.

### నేరుగా యమలోకానికి బయల్దేరాడు.

ఆ సమయానికి సమవర్తి దైవకార్యం మీద ఎక్కడికో వెళ్లాడు. 'నా యజమాని అనుమతి లేనిదే, పచ్చి మంచినీళ్లు కూడా ముట్టుకోను' అంటూ ఆ బాలుడు భీష్మించుకుని కూర్చున్నాడు. మూడురోజులూ పస్తులున్నాడు. అంతలోనే యమరాజు తిరిగొచ్చాడు. ఇంటికి వచ్చిన అతిథిని అలా ఉపవాసం ఉంచడం మహాపరాధమని భావించాడు. ప్రాయశ్చిత్తంగా, ఏవైనా మూడు వరాలు కోరుకోమని నచికేతుడికి సూచించాడు. ఆ పసివాడు విజ్ఞతతో ఆలోచించి, ఒకటో వరంగా... తన తండ్రికి ముక్తిని ప్రసాదించమని అడిగాడు. రెండో వరంగా... స్వర్గలోక ప్రవేశానికి అర్హతనిచ్చే అగ్నికార్యం గురించి చెప్పమని ప్రార్థించాడు. రెండు కోరికలకూ బేషరతుగా ఆమోదం తెలిపాడు యముడు. మూడోవరంగా తనకు బ్రహ్మజ్ఞానాన్ని అందించమని వేడుకున్నాడు నచికేతుడు. అది అత్యంత గుహ్యమైన విషయమనీ, ఇతరులకు చెప్పడం కుదరదనీ తిరస్కరించాడు యమరాజు. అయినా నచికేతుడు వదిలిపెట్టలేదు. మొత్తానికి... ఆ బాలుడి జిజ్ఞాసను గ్రహించి, బ్రహ్మజ్ఞానాన్ని అనుగ్రహించాడు. ఆధ్యాత్మిక సంపత్తితో జ్ఞానజ్యోతిలా తిరిగొస్తున్న నచికేతుడికి భూలోకం వరుస దీపాలతో స్వాగతం పలికింది.

### ఇది... ఉపనిషత్ 'దీపావళి'.

**దీపం... ఆకారంలో ఓంకారం, వర్ణంలో స్వర్ణం, కాంతిలో దివ్యతేజం.**
అందులోనే జీవాత్మనూ, పరమాత్మనూ దర్శించుకుంటాడు మనిషి. 'త్వమగ్నే! యజ్ఞానాం హోతా, విశ్వేషాం హితః దేవేభిర్మానుషే జనే.. ఓ జ్యోతిస్వరూపమైన పరమాత్మా! నువ్వు కర్మఫల దాతవు, సర్వహితుడవు, సుప్రసిద్ధుడవు' అంటూ ఈశ్వరుడిని దీపమూర్తిగా కీర్తించింది వేదం. సృష్టి ఆరంభంలో భూగోళమంతా ఓ మహాదీపంలా దేదీప్యమానంగా వెలిగేదని చెబుతుంది నారదీయ సూక్తం. సూర్యుడు మొదలు చిరుదీపం వరకూ... సమస్త కాంతులకూ సృష్టికర్తే ఆధారమంటుంది ఉపనిషత్తు. పూర్వం నుంచీ మన పెద్దల తత్వచింతనకు దీపమే దారిచూపింది! అగ్ని ఉపాసన అత్యంత ప్రాచీనమైంది. ఇప్పటికి కూడా కష్టసుఖాల్లో, పండగపబ్బాల్లో, వ్రతాలూ నోముల్లో, సభలూ సమావేశాల్లో... చివరికి చావుపుట్టుకల సమయంలోనూ దీపం వెలగాల్సిందే! 'దీపం జ్యోతి పరబ్రహ్మ, దీపం సర్వతమోపహం... దీపేన సాధ్యతే సర్వం, సంధ్యాదీపం నమోస్తుతే'... అంటూ ప్రతి సంధ్యలోనూ దీపంలోని దివ్యాత్మకు ప్రణతులర్పిస్తుంది భారతీయత.
పరమాత్మను 'జ్యోతిషాం జ్యోతి... దీపాలకే దీపం' అని వర్ణిస్తుంది శాస్త్రం. రేపల్లెలోని గోపకాంతలు రోజూ సాయంత్రం నందుడి ఇంటి దీపం నుంచే తమ దీపాల్ని వెలిగించుకుని వెళ్లేవారట. ఆ సమయంలో బాలకృష్ణుడి ముద్దూముచ్చట్లను తిలకిస్తూ... దీపం ముందు ఉన్నామన్న సంగతే మరిచిపోయేవారట. ఆ పరధ్యానం వల్ల కొన్నిసార్లు చేతులు చురుక్కుమనేవట. పరమాత్మ కోటిసూర్య ప్రభల అఖండ దీపమైతే... ఆ తేజస్సుకు సూక్ష్మరూపం... దేవుడి గూట్లోని చిరుదీపం. మనిషికి మొత్తం 24 మంది గురువులని చెబుతుంది 'అవధూత గీత'. అందులో దీపమూ ఒకటి. నేర్చుకునే మనసు ఉండాలే కానీ, దీపమే దిక్సూచిగా మారి మనల్ని విలువల బాటలో నడిపిస్తుంది. వ్యక్తిత్వ కాంతిని విస్తరింపజేస్తుంది. దీపంతో మానవుడికి ఒక పోలిక ఉంది. జీవాత్మ దీప స్వరూపమని అంటారు. మనిషితో దీపానికి చాలా పోలికలు ఉన్నాయి. మానవ శరీరంలానే దీపమూ పంచభూతాత్మకమే. మట్టి ప్రమిద భూతత్వానికీ, తైలం జలతత్వానికీ, తెల్లని వత్తి ఆకాశతత్వానికీ, దీపాన్ని స్థిరంగా నిలబెట్టే గాలి వాయుతత్వానికీ, భగభగ మండే జ్యోతి అగ్నితత్వానికీ ప్రతీకలు.

### ఎలా వెలిగించాలనే తెలివిడి... జ్ఞానశక్తి

ఆ నైపుణ్యాన్ని ఆచరణలో పెట్టడం... క్రియాశక్తి. బయటి చీకటిని తొలగించుకోడానికైనా, లోపలి చీకటిని వదిలించుకోడానికైనా, లక్ష్య సాధనలో అవరోధాల చీకటిని అధిగమించడానికైనా ఇదొక్కటే మార్గం. అంతర్ జ్యోతిని వెలిగించుకునే ప్రక్రియను ఆధ్యాత్మిక పరిభాషలో 'సద్యోవబోధ' అంటారు. బృహదారణ్యకోపనిషత్తులో జనక మహారాజుకూ, యాజ్ఞవల్క్యునికీ మధ్య జరిగే ఓ సంభాషణలో ఆ ప్రస్తావన వస్తుంది...



# అంతా అవినీతి మయం..






- **ఏసీబీ దాడులు జరిగినా పద్ధతి మార్చుకొని అధికారులు..**
- **రాష్ట్రవ్యాప్తంగా అందరిదీ అదే తంతు..**
- **సోషల్ మీడియాతో చైతన్యవంతులైన ప్రజలు..**
- **అన్యాయం జరిగితే ఏసీబీని ఆశ్రయిస్తున్న బాధితులు**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 19, డిడి9 వార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం జరిగిన ఏసీబీ దాడులు మరోసారి అవినీతి బాగోతాలను బయటపెడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణాశాఖ ఆర్టీఏ చెక్ పోస్ట్‌లపై ఏసీబీ ఆఫీసర్లు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులు ముఖ్యంగా సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి ఆదిలాబాద్, కామారెడ్డి, కొమరం భీమ్, మహబూబ్నగర్, ఖమ్మం తదితర జిల్లా అంతర్రాష్ట్ర సరిహద్దుల ఆర్టీఏ చెక్ పోస్ట్‌లపై జరిగాయి. ముఖ్యంగా చీరాగ్ పల్లి మండలం, మాద్గి, అశ్వరావుపేట, సలాబత్ పూర్, వాంకిడి మొదలైన స్థలాల్లో సోదాలు నిర్వహించారు. ఆర్యవవాహిక చర్యల్లో అధికారులు ప్రైవేట్ వ్యక్తుల నుండి వాహనదారుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్న నగదు, అనధికార రుసుములను స్వాధీనం చేసుకున్నారు. ఉదాహరణకు, బోరజ్ చెక్ పోస్టులో రూ. 1,26,000, కొమురం భీం వాంకిడి చెక్ పోస్టులో రూ. 5,100, నిర్మల్ బైంసా చెక్ పోస్టులో రూ. 3,000, సంగారెడ్డి మాడ్గి చెక్ పోస్టులో రూ. 43,300, కామారెడ్డి పోందుర్తి ఆర్టీఏ చెక్ పాయింట్ దగ్గర రూ. 51,300 నగదు స్వాధీనం చెందినట్లు తెలుస్తోంది. ఈ సోదాలు పండగ దీపావళి సందర్భంగా ఇండ్ల నుంచి బయటి రాష్ట్రాలకు వాహన రాకపోకలు ఎక్కువగా ఉండే నేపథ్యంలో నిర్వహించబడ్డాయి. ఈ దాడులతో వాహనాలపై నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న అవినీతి పై చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. గతంలోనూ ఇలాంటి ఏకకాల అనేక చెక్ పోస్టులపై ఏసీబీ దాడులు జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ సోదాల కారణంగా రవాణాశాఖలో కొన్ని అధికారులపై తాము చర్యలు తీసుకునే అవకాశముంది. ప్రభుత్వం క్షణిక చర్యలు తీసుకొని పారదర్శక రవాణా వ్యవస్థకు దోహదం చేయాలని భావిస్తోంది. సారాంశంగా, తెలంగాణ రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్ పోస్ట్‌లపై ఏసీబీ దాడులు నిర్వహించి, వాహనాల నుంచి అక్రమ నగదు స్వాధీనం చేసి అవినీతి పై తీవ్ర చర్యలు తీసుకుంది. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖలపై అవినీతి అధికారులపై ఏసీబీ దాడులు జరుగుతున్న ఎటువంటి భయాందోళనకు పాల్పడకుండా అధికారులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారంటే ఎంతగా బరితెగించారో తెలుస్తోంది. ప్రతి శాఖలో నిత్యం ఏదో ప్రాంతంలో ప్రజల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అధికారులు ఇంతగా భయం లేకుండా ఎందుకు ప్రవర్తిస్తున్నారనేది తెలియాల్సి ఉంది. లక్షల్లో జీతాలు తీసుకుంటూ ప్రజలను లంచాల రూపంలో పీడిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే మున్ముందు భవిష్యత్ తరాలు ఇదే అవినీతి బాటబట్టే పరిస్థితులు లేకపోలేదు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అధికారులపై పకడ్బందీ చర్యలు తీసుకోకపోతే ఇటువంటి చర్యలు మరల పునరావృతం కాకుండా మానవు. కాబట్టి ఎంతటి హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ అధికారులు లంచాల మత్తులో ఊగిసలాడుతున్నారు. అవినీతి అధికారులపై చట్టసభల్లో పకడ్బందీ కఠిన చర్యలకు చట్టాలు చేయకపోతే భవిష్యత్ తరాలు జరిగిన అవినీతి ప్రశ్నించకుండా మానరు. కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడిన అధికారులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ సమాజం కోరుతుంది.

# 'ఇసుక లారీలను ఆపాలి, రోడ్లు వేయాలి'

- **తూరుబాక, కన్నయ్యగూడెం ప్రజలు ధర్నా**
- **తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 19 (డిడి9 వార్త)**



ఇసుక లారీల కారణంగా ధ్వంసమైన రోడ్ల విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు వాసులు ఈరోజు దుమ్ముగూడెం వద్ద ఉద్రిక్త ధర్నా నిర్వహించారు. ఇసుక లారీల రవాణాను నియంత్రించాలని, వాటి కారణంగా పూర్తిగా నాశనమై ప్రజల పాలిట ప్రాణ శకటాలుగా మారిన రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ తూరుబాక మరియు కన్నయ్యగూడెం గ్రామస్తులు ఈ నిరసనలో పాల్గొన్నారు. రోడ్లపై అడ్డంగా బండ్లు, ట్రాక్టర్లు పెట్టి నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. "వెంటనే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు మాట్లాడుకుని రోడ్ల నిర్మాణం చేపట్టాలి" అని నిరసనకారులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ధ్వంసమైన రోడ్ల కారణంగా చిన్నపిల్లలతో బయటకు రావాలంటే భయపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, ఇసుక లారీలు రేపుతున్న విపరీతమైన దుమ్ము వల్ల ప్రజల ఆరోగ్యం క్షీణిస్తోందని, దగ్గు, జలుబు, ఆయాసం వంటి రుగ్మతలతో బాధపడుతున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్యాలను, భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఈ ఇసుక లారీల రాకపోకలను ఆపివేయాలని, తక్షణమే రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరుతున్నారు. గ్రామస్తుల ఆందోళనతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని ధర్నా నిర్వాహకులతో చర్చలు జరిపి, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన తాత్కాలికంగా విరమించారు.



## సొంత ఇంటి కలను నిజం చేసిన ప్రజా ప్రభుత్వం , సంతోషం వ్యక్త పరచిన కుటుంబ సభ్యులు

- **సొంతింటి ఇంటి కలను నిజం చేసిన ప్రజా ప్రభుత్వానికి , సీఎం రేవంతన్న గారికీ , రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారికి , ప్రత్యేక ధన్యవాదాలు.**

**తాడ్వాయి (అక్టోబర్ 19 డీడీ9 వార్త ) :-**


తాడ్వాయి మండలం , ఎలుబాక గ్రామానికి చెందిన నువ్వుల విజయ గారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు విడతలవారీగా మంజూరు కాగా ఆదివారం రోజున వారి ఇంటి స్లాబ్ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి మరియు దేవుళ్ళ ఫోటోలకు పూజించి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కి , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ కీ ధన్యవాదాలు తెలుపుతూ.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇళ్లు అంటే కేవలం నివాసమే కాదు అది ఒక జీవిత కాలం ఉండే హరివిల్లు, గూడే గుండెల నిండా ధైర్యం ఇస్తుంది అనీ , ఆత్మగౌరవాన్ని పెంచుతుంది అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మహాయజ్ఞం మొదలు పెట్టింది ప్రజా ప్రభుత్వంలో అది సాకారమవుతూ ఇలా సంబరాన్ని తెచ్చిపెట్టింది అనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తోలెం కృష్ణ , ఆకుల సమ్మయ్య (శ్యామ్ గౌడ్) , రేపాక సంతోష్ రెడ్డి , చీర్ల దుర్గయ్య , తోలెం సమ్మయ్య , పాల రాజు , జెజ్జరి కోటేష్ , గొంది సందీప్ , చింతపండు సబిత , తోటిరెడ్డి శోభ , తదితర నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి షాపుల కేటాయింపుల్లో అక్రమాలు

- **అధికారులు వ్యాపారులు కుమ్మక్కు**
- **పేదలకు దక్కని షాపులు**
- **విచారణకు బిజెపి డిమాండ్**

**పెద్దపల్లి, అక్టోబర్ 19 (డీడీ9 వార్త):**

రామగిరి మండలంలోని సెంటెనరీ కాలనీలో ఉన్న సింగరేణి షాపుల కేటాయింపుల్లో అక్రమాలు జరుగుతున్నాయి అని ఆరోపిస్తూ, బిజెపి నాయకులు విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎంపిటిసి ల పోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... “కొంతమంది సింగరేణి అధికారులు, షాపు యజమానులు కుమ్మక్కై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పేద కార్మికుల కుటుంబాలకు ఒక్క షాపు కూడా దక్కకపోగా, కొందరు వ్యక్తులు రెండు, మూడు షాపులు ఆక్రమించి వాటిని రూ.10, 000-రూ.20,000 కిరాయిలకు ఇచ్చేస్తున్నారు” అని విమర్శించారు. అలాగే, “జీఎస్టీ తగ్గినా సరుకుల ధరలు తగ్గించడం లేదు. ఇది సింగరేణి కార్మికుల పట్ల అన్యాయం. ఇలాంటి అక్రమాలపై అధికారులు మౌనంగా ఉండడం దురదృష్టకరం” అని ఆయన పేర్కొన్నారు. సింగరేణి విజిలెన్స్ విభాగం వెంటనే విచారణ చేపట్టాలి, లేకపోతే బిజెపి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. ఇక 8వ కాలనీ మాదిరిగా 100 కొత్త షాపులు నిర్మించి, అవి భూ నిర్వాసితులు, మాజీ కార్మికులు, కార్మికుల పిల్లలకు కేటాయించాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్రమంత్రి బొగ్గు గనుల శాఖ మాత్యులు జి. కిషన్ రెడ్డి, సింగరేణి సిఎండి, డైరెక్టర్ (పిఎ) మరియు బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య దృష్టికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



## మేడారంలో తప్పిపోయిన యువకుడు

**తాడ్వాయి (అక్టోబర్ 19 ఆదివారం డీడీ9 వార్త) :-**

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా , యాపలగడ్డ కు చెందిన నవీన్ (26) ఆదివారం నాడు మేడారం తన స్నేహితులతో కలిసి సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు ఇష్టమైన పసుపు , కుంకుమ , చీరె సారే , కొబ్బరికాయలు , బెల్లం ( బంగారం ) సమర్పించి , పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం మేడారం ఆర్టీసీ ప్రాంగణంలో చెట్ల కింద విడిది చేశారు. తిరుగు ప్రయాణంలో బొమ్మలు కొనుక్కోవడానికి వచ్చిన నవీన్ భక్తులు ఎక్కువగా ఉండడం వలన దారి మర్చిపోయి తప్పిపోయాడు. ఆచూకీ తెలిసిన వారు ఫోన్ నెం. 97045 51021 యాకయ్య కు సమాచారం ఇవ్వాల్సిందిగా వారి స్నేహితులు తెలిపారు .



## ఏజెన్సీలో గౌడ సొసైటీలను పునరుద్ధరించాలి

- **ఘనంగా కే.జీ.కే.ఎస్ 68వ ఆవిర్భావ దినోత్సవం**

**మంగపేట, అక్టోబర్ 19(డిడి9వార్త)**



ఏజెన్సీలో రద్దు చేయబడిన గౌడ సొసైటీలను వెంటనే పునరుద్ధరించాలి అని చెరుపల్లి కల్లుగీత కార్మికుల సంఘం నాయకులు గౌడ కుల పెద్దమనిషి బొంబోతుల సత్యం గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం కల్లుగీత కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధానాలు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లుల ఆదేశాల మేరకు మండలంలోని చెరుపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికుల సంఘం 68 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించగా గౌడ కుల పెద్దమనిషి బొంబోతుల సత్యం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి టు వీలర్ బైక్ లు ఇవ్వాలని అన్ని సొసైటీలకు 10 ఎకరాల భూమిని ఇవ్వాలని అలాగే ఏజెన్సీ గీత సొసైటీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన మాటను ఇప్పుడు నిలబెట్టుకొని ఏజెన్సీ గ్రామాల్లో రద్దు చేయబడిన సొసైటీలను పునరుద్ధరణ చేసి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని వారు అన్నారు. ఏజెన్సీ గీత కార్మికులందరికీ సెప్టి మొకులు తక్షణమే అందించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చెరుపల్లి గౌడ కుల పెద్దమనిషి బొంబోతుల సత్యం గౌడ్, కల్లుగీత కార్మికుల సంఘం నాయకులు గాజుల ఈశ్వరయ్య గౌడ్, గంట దేగరాజు గౌడ్, గంట చిట్టిబాబు గౌడ్, రామగాని నరేందర్ గౌడ్, ఓరుగంటి ఏడుకొండలు గౌడ్, అనపర్తి సమ్మయ్య గౌడ్, అనపర్తి శ్రీనివాస్ గౌడ్, అనపర్తి శేఖర్ గౌడ్, ఓరుగంటి రాంబాబు గౌడ్, బూర రాంబాబు గౌడ్, బూర సతీష్ గౌడ్, చెవుగాని సతీష్ గౌడ్, బత్తిని నాగేష్ గౌడ్ పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట

- **పండుగ వేళ జాగ్రత్తలు పాటించాలి**
- **ప్రజలు, గిరిజన కుటుంబాలకు విజ్ఞప్తి**

**భద్రాచలం, అక్టోబర్ 19 (డిడి 9 వార్త )**

భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలు, గిరిజన కుటుంబాలు దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట ఆదివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు సైతం సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండల రెవెన్యూ కార్యాలయాల్లో పనిచేస్తున్న తాసిల్దార్లు, సిబ్బందిని ఉద్దేశిస్తూ... బాణాసంచా, మందుగుండు సామాగ్రి, పటాకులు కాల్చేటప్పుడు ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు వహించేలా అవగాహన కల్పించాలని సూచించారు. పండుగ వేళ అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతూ, ప్రజలందరికీ మరోసారి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## గిరిజన 'గైడ్' రాహుల్... గిరి ప్రగతికి 'కెరీర్ గైడెన్స్' సక్సెస్ మంత్రం

- **యువ ఐఏఎస్ రాహుల్ మాస్టర్ ప్లాన్**
- **రాష్ట్రస్థాయిలో గుర్తింపు, అన్ని విద్యాసంస్థల్లో పాటింపు**
- **గిరిజన అభ్యున్నతికి ఐటీడీఏ పీఓ కృషి, ₹1.42 కోట్ల నిధులతో పీఎంశ్రీ స్కూళ్లలో అమలు**
- **కెరీర్ గైడెన్స్‌పై పీఓ తాజా ఆదేశాలు, ప్రతినెల రెండు శుక్రవారాల్లో అవగాహన తరగతులు**

**భద్రాచలం, అక్టోబర్ 19, డిడి9 వార్త:**

గిరిజన సమగ్రాభివృద్ధిని తన ప్రధాన ధ్యేయంగా ఎంచుకున్న యువ ఐఏఎస్ ఆఫీసర్, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ (పీఓ) బి. రాహుల్ (ఐఏఎస్) ఆలోచన రాష్ట్రవ్యాప్తంగా విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు నాంది పలికింది. ఆయన సృష్టించిన 'కెరీర్ గైడెన్స్' కార్యక్రమం ఇప్పుడు గిరిజన అభ్యున్నతికి మైలురాయిగా నిలిచింది. అడవి బిడ్డలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో అమలులోకి వస్తున్నదంటే, ఆయన అద్భుతమైన మాస్టర్ ప్లాన్‌ను అర్థం చేసుకోవచ్చు.

**మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే దిశగా..**

ఒకప్పుడు విద్యకు, అభివృద్ధికి దూరంగా ఉన్న గిరి బిడ్డలు ఐటీడీఏ కృషి ఫలితంగా వేలాదిగా అక్షరాస్యులుగా, ఉన్నత విద్యావంతులుగా మారుతున్నారు. ఈ ప్రగతిని మరింత ముందుకు తీసుకెళ్లాలనే సదాశయంతో పీఓ రాహుల్ 'కెరీర్ గైడెన్స్' అనే వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన గిరిజన యువతకు విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై పూర్తి అవగాహన కల్పించి, వారిని ఉన్నత శిఖరాల వైపు మళ్లించడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం.

ప్రతి గిరిజన పాఠశాల, కళాశాలల్లో విద్య, ఉద్యోగ, ఉపాధి సమాచారం తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. టీచర్లు, లెక్చరర్లు వాటి ఆవశ్యకతను విద్యార్థులకు వివరిస్తున్నారు. అంతేకాక, వివిధ శాఖల ఉద్యోగులు గిరిజన విద్యా సంస్థలను సందర్శించి, తమ స్వీయ అనుభవాలను పంచుకుంటూ పిల్లలకు కెరీర్ గైడెన్స్‌పై మరింత అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకునేలా, ఆ దిశగా ఆలోచించేలా దోహదపడుతోంది.

**రాష్ట్రస్థాయిలో కెరీర్ గైడెన్స్ అమలు...**

భద్రాచలం ఐటీడీఏ పరిధిలో అమలు అవుతున్న ఈ చక్కని కార్యక్రమం రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులను కూడా ఆకర్షించింది. గిరిజన సంక్షేమ శాఖ ఆనాటి స్పెషల్ సెక్రటరీ ఏ.శరత్ ఈ ప్రోగ్రామ్ పట్ల ఆకర్షితులై, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లోనూ ఈ తరహా కెరీర్ గైడెన్స్‌ను అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పీఓ రాహుల్ సేవలను ఆయన ఎంతగానో ప్రశంసించారు.

**అన్ని విద్యాసంస్థల్లో అమలుకు ₹1.42 కోట్ల నిధులు...**

గిరిజన విద్యాసంస్థల్లోనే కాక, రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లోనూ కెరీర్ గైడెన్స్ నిర్వహించాలని ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేయడం విశేషం. పీఓ రాహుల్ ఆలోచనను మెచ్చుకున్న ప్రభుత్వం, ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలోనూ కెరీర్ గైడెన్స్‌కు శ్రీకారం చుట్టింది. 202526 సంవత్సరానికి 712 పీఎంశ్రీ (PM SHRI) పాఠశాలల్లో విద్యార్థుల కెరీర్ గైడెన్స్, కౌన్సిలింగ్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ₹1,42,40,000 మంజూరు చేసింది. ఈ నిధులతో కెరీర్ అసైన్‌మెంట్ టూల్స్, వర్చువల్ మెంటరింగ్ ప్రోగ్రామ్‌లు, వ్యక్తిగతీకరించిన మార్గదర్శకత్వం, పాఠశాల క్యాంపస్‌లో కెరీర్ ఫ్లెక్సీలు, పెయింటింగ్‌లు వంటి కార్యక్రమాలను చేపడతారు. ఈ విధంగా భద్రాచలం ఐటీడీఏ ద్వారా పురుడు పోసుకున్న కెరీర్ గైడెన్స్ తెలంగాణ రాష్ట్రం అన్ని విద్యాసంస్థలకు విస్తరించడం యువత అభ్యున్నతికి బీజం వేసే దిశగా గొప్ప పరిణామంగా చెప్పవచ్చు.

**కెరీర్ గైడెన్స్‌పై పీఓ తాజా ఆదేశాలు.**

రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలను అనుసరించి, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ స్కూల్స్, హాస్టల్స్‌లో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామును ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని పీఓ బి. రాహుల్ ఐఏఎస్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి నెల రెండవ, నాలుగవ శుక్రవారం ఆఖరి పిరియడ్లో స్థానిక డిపార్ట్‌మెంటల్ అధికారుల చేత అవగాహన తరగతులు నిర్వహించాలని ఆయన సంబంధిత పాఠశాలల నిర్వహకులకు సూచించారు. సంబంధిత ఏ.టి.డి.ఓ లు, హెచ్.డబ్ల్యు.ఓ లు ఈ కార్యక్రమాలను అంకితభావంతో పర్యవేక్షించి, విద్యార్థిని విద్యార్థులు లబ్ధి పొందేలా చూడాలని ఆదేశించారు.





# ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలి

- **యువత ను క్రీడల వైపు నడిపించాలి**
- **మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలీ**
- **ములుగు జిల్లా గంజాయి రహిత జిల్లా కావాలి**
- **బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జి ఎంబటి నవీన్***

**మంగపేట,ఆక్టోబర్ 19(డిడి 9వార్త)**

మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు గ్రామాల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి అని వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో గంజాయి మహమ్మారిని గ్రామాలనుంచి పారద్రోలాలని విదేశీ పాశ్చాత్యా సంస్కృతి మన గ్రామాలను పట్టిపీడిస్తున్నది. సనాతన ధర్మం, సత్యం వైపుగా యువతను నడిపించాలి. మంగపేట మండలంలో అన్యాక్రాంతమైన భూములు ఎన్నో ఉన్నవి వాటిని రెవెన్యూ అధికారులు వాటిని వెలికి తీయాలి ఆ భూములను క్రీడా ప్రాంగణాలుగాతీర్చిదిద్దాలి.హైదరాబాదులో ఒక ఆటో డ్రైవర్ కొడుకు మహమ్మద్ సిరాజ్ నేడు డి.ఎస్.పి గా క్రీడా కోట ద్వారా ఉద్యోగాన్ని సాధించాడు. అదేవిధంగా అతని ఆదర్శంగా తీసుకొని గ్రామీణ యువత క్రీడలను నమ్ముకొని ఉద్యోగాలు సంపాదించే విధంగా యువత ఆలోచనను మత్తు నుండి మంచి భవిష్యత్తు, లక్ష్యం వైపు నడిపించే విధంగా ప్రభుత్వ విధానాలు, ఆలోచనలు మెరుగుపడాలి. అన్ని మండల కేంద్రాల తో పాటు గ్రామ క్షేత్రస్థాయిలలో కూడా క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు స్థానిక మంత్రి దనసరి అనసూయ (సీతక్క) చొరవ తీసుకొని క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలి.



**పోలీసుల సేవలు ప్రశంసనీయం (సే నో టు డ్రగ్స్) జిల్లా ఎస్పీ శబరిస్ ఐపీఎస్ ఆధ్వర్యంలో**

సే నో టు డ్రగ్స్ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా యువతను ఎంతో ప్రభావితం చేసింది. మత్తు నుండి,మార్పు వైపు నడిపించింది. విజయవంతమైంది. కానీ ఈ మధ్యకాలంలో గంజాయి తరలింపు వార్తలను చూస్తున్న నేపథ్యంలో మళ్లీ సే నోటు డ్రగ్స్ క్యాంపియన్ కొనసాగిస్తే బాగుంటుందని ఆయన అన్నారు. స్థానిక యువతను క్రీడల వైపు మళ్ళించి ఈ కార్యక్రమానికి సార్ధకత తీసుకువచ్చే విధంగా పోలీసులు కూడా స్థానిక క్రీడాకారుల తో చర్చించి వారికి అవసరమైన క్రీడా ప్రాంగణాలను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జి ఎంబటి నవీన్ కోరారు. అవసరమైతే యువతను సమీకరించి వారికి మత్తు పదార్థాల మీద అవగాహన పెంపొందించాలని అన్నారు. అవసరమైతే ఈ కార్యక్రమాలలో బిజెపి యువ నాయకత్వం ప్రభుత్వానికి పోలీసు అధికారులకు సహకరిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రతి అంశాన్ని కొందరు రాజకీయం చేస్తున్నారని అన్ని అంశాలను రాజకీయ కోణంలో చూడవద్దని కొందరు రాజకీయ నాయకులకు చెబుతున్నానని అన్నారు. యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో బిజెపి యువ నాయకత్వం దేశవ్యాప్తంగా అన్ని విధాలుగా సంసిద్ధంగా ఉన్నట్టు ఆయన అన్నారు. ప్రస్తుతం ములుగు జిల్లా ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గుట్టలు గుట్టలుగా గంజాయి స్వాధీన పరచుకున్న వార్తలను నిత్యం గమనిస్తున్నట్టు ఇటువంటి సమాజానికి హాని కలిగించే చర్యలను తిప్పి కొట్టాలంటే క్రీడలే ప్రధాన ప్రత్యామ్నాయంగా యువతకు వివరించాలంటూ ఆయన అన్నారు. మైనర్ యువకులు సైతం పలు రకాల వ్యసనాల బారిన పడుతూ ద్విచక్ర వాహనాలపై స్టంట్ లు చేస్తూ ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు సోషల్ మీడియాలో ఇప్పటి ముప్పడిగా చూస్తున్నామని అని ఆయన అన్నారు. నేటి బాలలే రేపటి భారత దేశ భవిష్యత్తుగా చెప్పుకునే మన సనాతన దేశంలో మత్తుకు బానిసై యువత చిత్తవుతున్న ఈ క్రమంలో క్రీడలనే మరొక బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలనే దృఢ సంకల్పంతో తాము పని చేస్తున్నామని, యువత క్రీడాకోటాలో ఉద్యోగాల సాధన వైపు అడుగులు వేయాలని, మీ యొక్క ప్రతిభ క్రీడారంగంలో చూపించి ఉన్నత శిఖరాలను అధిరోహించి ములుగు జిల్లాకు తెలంగాణకు మంచి పేరును తీసుకువచ్చి మీ తల్లిదండ్రులను గురువులకుగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని బిజెపి పార్టీ యువ సైన్యంగా పిలుపునిస్తున్నామని ఎంబటి నవీన్ అన్నారు.

## ఆనందోత్సాహాలతో దీపావళిని జరుపుకోవాలి

- **ఐటీడీఏ పీవో బి. రాహుల్**
- **జాతి, మత, వర్గ విభేదాలు లేకుండా సమైక్యంగా పండుగను నిర్వహించుకోవాలని పిలుపు**
- **ఏజెన్సీ ప్రజలకు, విద్యార్థులకు, ఉద్యోగులకు దీపావళి శుభాకాంక్షలు**
- **టపాసుల విషయంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి**

**భద్రాచలం, అక్టోబర్ 19, డిడి9 వార్త**

సంస్కృతికి ప్రతిబింబంగా జరుపుకునే పండుగలలో, జాతి, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా ఆనందోత్సాహాలతో జరుపుకునేది దివ్య దీపాల దీపావళి అని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి (పీవో) బి. రాహుల్ పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలందరూ ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరుకుంటూ, ఆదివారం నాడు ఒక ప్రకటనలో వారికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

జిలుగు వెలుగుల రంగుల దీపావళిని చిన్న పెద్ద తేడా లేకుండా ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలోని ఆదివాసి గిరిజన కుటుంబాలు దీపావళిని ఘనంగా జరుపుకుంటాయని, ఈ పండుగకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. నరకాసురుడి సంహారం అనంతరం అతని పీడ వదిలిన ఆనందంతో ప్రజలు ఈ పండుగను చేసుకుంటారని ఆయన గుర్తుచేశారు. అలాగే, లంకలో రావణుడిని సంహరించిన తర్వాత శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు కూడా ప్రజలు ఆనందోత్సహాల మధ్య దీపావళి చేసుకున్నారని వివరించారు. చీకటిని పారదోలుతూ వెలుగులోనికి తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా ప్రజలు దీపావళిని జరుపుకుంటారని ఆయన స్పష్టం చేశారు.

గిరిజన సంక్షేమ శాఖ ఆధీనంలో పని చేయుచున్న ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, కళాశాలలలో విద్య నభ్యసిస్తున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు, అలాగే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లకు మరియు ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయుచున్న ఉద్యోగులకు, వారి కుటుంబాలకు అందరికీ ఈ సందర్భంగా ఆయన దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని, ముఖ్యంగా పిల్లలు టపాసులు, బాణాసంచాలు, ఇతర మందు గుండు సామాగ్రి విషయంలో తగిన జాగ్రత్తలు పాటించేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరొక్కసారి అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు అని ఐటీడీఏ పీవో బి. రాహుల్ తన ప్రకటనలో పేర్కొన్నారు.







## వన దేవతల సన్నిధిలో దత్తగిరి పీఠాధిపతులు

- **మేడారంలో సనాతన ధర్మ సంరక్షకులు శ్రీ శ్రీ శ్రీ 1008వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ , వారి బృందం సందర్శించారు ..**
- **మేడారం జాతర 2026 ఉత్సవాల నిర్వహణలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు అభినంద నీయం.**

**తాడ్వాయి (అక్టోబర్ ఆదివారం డిడి 9 వార్త):-**

సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా , ఝురసంఘం మండలం , భర్ధిపూర్ దత్తగిరి పీఠాధిపతి అవధూతగిరి , సిద్దేశ్వరన్నంద గిరి , మహా మండలేశ్వర్ మహారాజులు.

మొదటగా వారికి ఆదివాసి సంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఆలయ అధికారులు , పూజరులు ఘన స్వాగతం పలికారు. ఆదివాసి సంప్రదాయాల ప్రకారం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు వారి బృందం తో కలసీ నిర్వహించారు .

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం అనీ అన్నారు. జాతర పరిసరాలలో ప్రభుత్వ ఏర్పాట్లు అభినందనీయం అని పేర్కొన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క సారలమ్మ జాతర ప్రతీ రెండు సంవత్సరాల కు ఒకసారి జరిగే మేడారం జాతర ఉత్సవాల నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లు అభినందనీయం అని అన్నారు. రాబోయే మేడారం జాతర 2026 జనవరిలో జరుగనున్న జాతరకు 150 కోట్లు మంజూరు చేసి పనులను ప్రారంభించినందుకు తెలంగాణరాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఆలయాలు మన ఆధ్యాత్మిక శక్తీ కేంద్రాలు , వాటి పరిరక్షణ అభివృద్ధి ప్రతీ భక్తుడి భాధ్యత అని అన్నారు. సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల స్ఫూర్తితో మన జీవితాన్ని ధర్మ మార్గంలో నడిపితే సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం నెలకొంటుంది అని తెలిపారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు వినయ్ కుమార్ , మధుసూదన్ , సమ్మక్క సారలమ్మ , గోవిందరాజులు , పగిడిద్ద రాజుల పూజర్లు పాల్గొన్నారు.

## దీపావళీ శుభాకాంక్షలు తెలిపిన మండల అద్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్

**తాడ్వాయి , (అక్టోబర్ 19 డిడి 9 వార్త) :-**

మండలం లోని ప్రజలకు , అధికారులకు , రైతు సోదరులకు , ప్రజాప్రతినిధులకు , మీడియా మిత్రులకు , కాంగ్రెస్ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు , యువతీ , యువకులు ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండగ జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు.

బాణ సంచాలు , మందుగుండు సామాగ్రి , పటాకులు కాల్చేటప్పుడు అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతీ ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ అన్నారు.





# జాగృతి ఐటీ విభాగం లో కొత్త కార్యవర్గం నియామకం

**హైదరాబాద్,అక్టోబర్ 19,(డిడి9 వార్త):**

తెలంగాణ జాగృతి ఐటీ విభాగం నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిర్ణయం తీసుకున్నారు. ఈ నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి మరియు ఐటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గుండెబోయిన శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాగృతి ఐటీ విభాగం రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ సమన్వయం, సోషల్ మీడియా ప్రచారం, మరియు జాగృతి కార్యక్రమాల సాంకేతిక సమీకరణలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కొత్త కార్యవర్గం ఆధ్వర్యంలో జాగృతి స్ఫూర్తిని డిజిటల్ రంగంలో మరింతగా విస్తరించాలనే లక్ష్యంతో ఈ నియామకాలు చేసినట్లు వెల్లడించారు.

**నూతన నియామకాలు**

| | |
|---|---|
| ఐటీ వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు | పశుపతినాథ్ గజవాడ |
| ఐటీ వింగ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ | ఎల్ కె అశోక్ కుమార్ |
| ఐటీ వింగ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ | రాజేష్ గౌడ్ |
| ఐటీ వింగ్ రాష్ట్ర కార్యదర్శులు | సంజయ్, కుమ్మరి రమేష్, ముఖేష్ గౌడ్ |
| ఐటీ వింగ్ రాష్ట్ర ట్రెజరర్ | ఆర్. కిరణ్ |
| ఐటీ వింగ్ రాష్ట్ర మహిళా ప్రతినిధి | పద్మ |
| ఐటీ వింగ్ రాష్ట్ర అధికార ప్రతినిధి | పి. శక్తి స్వరూప్ సాగర్ |
| ఐటీ వింగ్ రాష్ట్ర మహిళా విభాగం కో ఆర్డినేటర్ | అన్నపూర్ణ |
| ఐటీ వింగ్ రాష్ట్ర పీఆర్ఓ | విజయ్ రాజా జెట్టి |
| ఐటీ వింగ్ రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ | ఎ. రాజు |
| ఐటీ వింగ్ స్టేట్ సభ్యత్వ కో ఆర్డినేటర్ | డి. రవి |
| ఐటీ వింగ్ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ | బి. సురేష్ |

# గోదావరిలో యువ రైతు గల్లంతు..

- **పడవల సాయంతో గాలింపు కొనసాగింపు..**

**అక్టోబర్ 19 డి డి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామానికి చెందిన షేక్ పాషా అనే యువ రైతు ఆదివారం మధ్యాహ్నం గోదారిలో గల్లంతైన సంఘటన ఆలుబాకలో కలకలం రేపింది. గ్రామస్తుల సమాచార ప్రకారం.. భాష వ్యవసాయ పనుల నిమిత్తం గోదావరి మధ్యలో ఉన్న లంకకు వెళ్తుండగా లంక కింద ఉన్న మడుగులో లోతు అంచనా వేయలేక పోవడంతో మునిగిపోయాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఆయన బయటికి రాలేకపోయాడని, ఈ ఘటనను గమనించిన స్థానికులు నాటుపడవల సహాయంతో గాలింపు చర్యలు ప్రారంభించారు, సాయంత్రం వరకు భాష ఆచూకీ తెలియ రాలేదు అని గ్రామస్తులు పేర్కొన్నారు, సమాచారం అందుకున్న పోలీస్, రెవెన్యూ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. కాగా గోదావరిలో గల్లంతైన పాషాకి భార్య ,ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలియ వచ్చింది. ఈ దురదృష్టకర సంఘటనతో ఆలుబాక గ్రామంలో విషాదఛాయములు అలుముకున్నాయి.





# తిరుమలలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

- **వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారి దర్శనం**
- **ఈనెల 25 నుంచి జనంబాట యాత్రకు శ్రీకారం**
- **కవిత వెంట ఆమె భర్త అనిల్**

**హైదరాబాద్,అక్టోబర్ 19,(డిడి9 వార్త):**



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆమె భర్త అనిల్ తో కలిసి ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శన సమయం లో కవిత దంపతులు స్వామివారి సన్నిధి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదాశీర్వచనంతో దంపతులను ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు కవిత దంపతులను సత్కరించారు. తిరుమల దర్శనానంతరం కవిత మీడియాతో మాట్లాడుతూతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని హతీరాం బావాజీ బార్సీ ఉత్సవాల్లో కూడా పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందే అవకాశం రావడం పుణ్యకార్యం అని అన్నారు ."ఈనెల 25 నుంచి తెలంగాణ జాగృతి జనంబాట కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు యాత్ర విజయవంతం కావాలని, ప్రజలతో మమేకం అయ్యే ఈ నాలుగు నెలల యాత్రకు స్వామివారి ఆశీర్వచనం ఉండాలని కోరుకుంటూ తిరుమలకు వచ్చానట్లు ఆమె తెలిపారు ."తెలంగాణ, ఆంధ్ర రెండు రాష్ట్రాలు సుభిక్షంగా, శాంతియుతంగా ఉండాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించాను," అని తెలిపారు.తిరుమలలో భక్తుల రద్దీ మధ్య కవిత దంపతుల దర్శనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు, జాగృతి కార్యకర్తలు కవిత దంపతులను చూసేందుకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

# కార్మిక శ్రమ దోపిడీ చేస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు

- **సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి.**
- **ఏఐటియుసి పిలుపు..**

**అక్టోబర్ 19 డి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

కార్మిక శ్రమను దోపిడీ చేస్తూ ,కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఈటిసి పిలుపునిచ్చింది. వెంకటాపురం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఏఐటీయూసీ మండల మహాసభ ఏ ఐ టి యు సి నాయకుడు పొలం కొండయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రవీందర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు కర్షకులు సాధించిన 44 కార్మిక చట్టాలను గురించి నాలుగు కోడ్లుగా మార్చడం ద్వారా కార్పొరేట్ యాజమాన్యాల ప్రయోజనాలకు దోహదం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకవిధానం అవలంబిస్తోంది అని అన్నారు. ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి ఎన్నికల తర్వాత అమలు చేయకపోవడం ఇప్పుడు అన్నిపార్టీలకు అలవాటైందని విమర్శించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ప్రైవేటీకరణ, మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల వేతనాల పెంపు లేమి ,అంగన్వాడీ టీచర్ల, ఆయాల సమస్యలు పరిష్కరించకపోవడం, సివిల్ సప్లై జిసిసి హమాలీల కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్లు, ఇవన్నీ ఇప్పటికి పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల శానిటేషన్ కార్మికుల వేతనాలు సమయానికి చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, స్కావెంజర్ల వేతనాలు నేరుగా ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని వర్గాల కార్మికులు కర్షకులు ఉద్యోగులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎఐటియుసి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేందర్, నాయకులు కట్ల రాజు, పొదెం రమేష్ ,కుడుముల సమ్మక్క, పోదాం సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.



# ధ్వంసమైన రోడ్ల మరమ్మతులకు తక్షణమే చర్యలు చేపట్టాలి

- **సీపీఎం డిమాండ్**
- **కూటమి ప్రభుత్వం పాలనలో విలీన గ్రామాలు నిర్లక్ష్యం**

**ఎటపాక, అక్టోబర్ 19, (డిడి9 వార్త):**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా విలీన గ్రామాలైన ఎటపాక, సీతంపేట, మోతే, చింతలగూడెం, కన్నాయిగూడెంలను పూర్తిగా గాలికే వదిలేసిందని, ధ్వంసమైన రోడ్ల మరమ్మతులకు తక్షణమే చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

ఆదివారం గోళ్లగట్ట గ్రామంలో పులుసు బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మర్లపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణాన్ని, మరమ్మతులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా రోడ్ల మరమ్మతులు చేపట్టకపోవడం, కొత్త రోడ్ల నిర్మాణం చేయకపోవడం శోచనీయం అన్నారు.

**ప్రజల అవస్థలు, ప్రాణ నష్టం**

ధ్వంసమైన రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కూడా కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడో అభివృద్ధి జరుగుతుందంటూ విస్తృత ప్రచారం చేసుకుంటున్నారని, కానీ స్థానికంగా ప్రజలు గమనిస్తున్న వాస్తవానికి, ప్రచారానికి చాలా తేడా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

**అధ్వానంగా రహదారులు**




కన్నాయిగూడెం నుండి ఎటపాక రహదారిపై ప్రయాణం ప్రమాదకరంగా మారిందని, నెల్లిపాక నుండి మురుమూరు వరకు రహదారిపై ఏర్పడిన భారీ గుంతలతో రోడ్డు అధ్వానంగా తయారైందని నాగేశ్వరరావు తెలిపారు. అలాగే అంతర్గత రోడ్లు కూడా దెబ్బతిన్నాయని, వాటిని తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. గ్రామాలలో కొత్తగా సీసీ రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.

రోడ్ల మరమ్మతులు, నిర్మాణంపై ప్రభుత్వం త్వరగా స్పందించకుంటే, ప్రజాందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కాకా అర్జున్ దొర, మండల కమిటీ సభ్యులు బుద్దుల భద్రయ్య, సవలం రాము, పూనెం వెంకటరావు, గద్దల హుస్సేన్, కారం జయమ్మ, పొడియం రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి కారణంగా భద్రాచలం ఐటీడీఏ లో సోమవారం జరిగే గిరిజన దర్బార్ రద్దు

- **ఐటీడీఏ పీవో బి. రాహుల్ ప్రకటన**
- **గిరిజనులు గమనించగలరు**

**భద్రాచలం, అక్టోబర్ 19 (డిడి9 వార్త):**

దీపావళి, నరక చతుర్దశి పండుగ సందర్భంగా సోమవారం అక్టోబర్ 20న భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో జరగాల్సిన గిరిజన దర్బార్‌ను రద్దు చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

దీపావళి పండుగ ఉన్నందున ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండలేని కారణంగా గిరిజన దర్బార్‌ను రద్దు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ విషయాన్ని గిరిజనులు గమనించి, సోమవారం నాడు తమ అర్జీలు సమర్పించడానికి భద్రాచలం ఐటీడీఏ కార్యాలయానికి రావొద్దని పీవో కోరారు. తదుపరి గిరిజన దర్బార్ తేదీని త్వరలో తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ లేఖ విడుదల

- **మల్లోజుల, ఆశన్నలను విప్లవ ద్రోహులుగా ప్రకటించిన కేంద్ర కమిటీ.**
- **కేంద్ర కమిటీ,అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ విడుదల**

**చర్ల, అక్టోబర్ 19 (డిడి 9 వార్త)**



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, అధికార ప్రతినిధి, అభయ్ పేరిట నాలుగు పేజీల లేఖ విడుదలైంది. ఈ లేఖలో కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోను, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, డీకే ఎస్ జెడ్ సి, ప్రత్యామ్నాయ సభ్యురాలు దీప, 10 మంది డివిజనల్ కమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు, పి ఎల్ జి ఏ సభ్యులు మొత్తం 61 మంది అక్టోబర్ 14 న మహా రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు, మా పార్టీకి, విప్లవ ప్రజలకు చెందిన 50 తుపాకుల్ని శత్రువులకి అప్పగించారు ఈ లొంగుబాటు విప్లవ ద్రోహం, పార్టీ విచ్ఛిన్నకర చర్య. 2011 చివరి నుండి విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటూ వచ్చిన దండకారణ్య విప్లవోద్యమం దేశవ్యాప్త విప్లవోద్యమంగా 2018 నాటికి తాత్కాలికంగా వెనుకంజ వేయాల్సి వచ్చింది. అప్పటినుండి సోనులో బలహీనతలు బయటపడుతూ వచ్చాయి. ఆ తరువాత జరిగిన డీకే ఎస్ జెడ్ సి సమావేశాల్లో ఎస్ జెడ్ సి సభ్యులు ఆయనలోని వింత ధోరణులను సరిదిద్దడానికి ప్రయత్నించారు. ఆ తర్వాత 2025 మే లో జరిగిన ఆపరేషన్ కగార్ దాడిలో పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు వీరమరణం పొందిన తర్వాత సోనులో దీర్ఘకాలంగా పేరుకుపోయిన సైద్ధాంతిక, రాజకీయ నిర్మాణ బలహీనతలు, గుణాత్మక మార్పు శత్రువుల ముందు లొంగిపోయేలా చేశాయి. ఎప్పుడైతే సోనులో ప్రాణభీతి మొదలైందో త్యాగానికి సిద్ధపడని స్థితి ఏర్పడిందో ఆ తర్వాత ఆయన తీసుకున్న నిర్ణయాలు తప్పుడు రాజకీయ వ్యూహాలు భారత విప్లవోద్యమం ఓటమిపాలయ్యే స్థితికి దారితీసింది, అలాంటి పరిస్థితుల్లో ఆయుధాన్ని శత్రువులకు అప్పగించడం తాత్కాలిక సాయుధ పోరాట విరమణ చేయడం మరో మార్గం లేక లొంగుబాటుకై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశాడు. కేంద్ర కమిటీలో పొలిట్ బ్యూరోలో చర్చించకుండా కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతిని ఉల్లంఘించి నిర్మాణ క్రమశిక్షణను ఉల్లంఘించి గత కొద్ది నెలలుగా వివిధ స్థాయిల పార్టీ కమిటీ సభ్యులతో, పార్టీ సభ్యులతో పి ఎల్ జి ఏ సభ్యులను పథకం ప్రకారమే దూరం పెడుతూ వచ్చాడు. సోను అతని అనుచరులు శత్రువులకు లొంగిపోతే లొంగిపోవచ్చు కానీ పార్టీకి చెందిన ఆయుధాలను పార్టీకి అప్పగించకుండా 50 ఆయుధాలను శత్రువులకు అప్పగించి పార్టీ ద్రోహిగా మిగిలిపోయాడు . ఎంతమందో విప్లవకారులు శత్రు సాయుధ బలగాలతో పోరాడి ప్రాణాలర్పించి వారి నుండి స్వాధీనం చేసుకున్న ఆయుధాల్ని శత్రువులకు అప్పగించడం అంటే విప్లవకారులను హత్య చేయడమేనని ఇది విప్లవ ప్రతిఘాతక చర్య అవుతుందని పేర్కొన్నారు ఈ మధ్యలో సంభవించిన పరిణామాల దృష్ట్యా విప్లవ పార్టీలో ఉంటూనే శత్రువులతో సంబంధాలు కొనసాగించాడు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే తన జీవిత సహచరిని,మరికొందరిని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో పోలీసులకు లొంగిపోయేలా పథకం రూపొందించాడు. దీనిని బట్టి సోను కూడా పోలీసు ఉన్నతాధికారులతో సంబంధాల్లో ఉన్నాడని అర్థమవుతున్నది. సోను ఆయన అనుచరులు 60 మంది పోలీసుల ఎదుట లొంగిపోవడం విప్లవోద్యమానికి తీవ్రమైన నష్టమే అయినప్పటికీ, ప్రాణ త్యాగానికి సిద్ధంగా లేని తప్పుడు వాదనలతో ప్రభావితులైన వారు లొంగిపోవడం ఇవి తాత్కాలిక నష్టాలే కానీ విప్లవోద్యమం శాశ్వత ఓటమి కాదు. వేల ఏళ్లుగా దోపిడీ వర్గాలకు, పీడకవర్గాలకు ఈ వర్గ పోరాటాల ఫలితంగానే సమాజం నేటి స్థితికి చేరుకుంది. భగత్ సింగ్ తన జీవితకాలంలో తను స్థాపించిన పార్టీ ద్వారా దేశ స్వాతంత్ర్యాన్ని సాధించలేకపోయినా ఆయిన ప్రాణ త్యాగం ఈనాటికీ దేశ ప్రజలందరికీ ప్రేరణగానే ఉంది. అలాగే లొంగుబాట్లు ఎప్పటికీ ప్రజా పోరాటాల విప్లవద్యమాల ప్రజాయుద్ధ పునర్నిర్మాణానికి, పురోగమనానికి ప్రేరణ ను అందించలేవు. ఈ విప్లవ ద్రోహం లో సోను తో భాగస్వామిగా ఉన్న డీకే ఎస్ జెడ్ సి ఉత్తర సబ్ జోనల్ బ్యూరో ఇన్చార్జి సతీష్, ముగ్గురు ఎస్ జెడ్ సీఎం లు, సంతూ, భాస్కర్ (రాజమన్ ),రనీత లు 150 మందితో కలిసి ఆయుధాల్ని శత్రువులకు అప్పగించి లొంగిపోయారు ఇది ముమ్మాటికీ విప్లవ ద్రోహులు గా పార్టీ విచ్ఛిన్నకులుగా పరిగణించే అంశం. అలాగే సతీష్ గత కొద్ది నెలలుగా పోలీస్ ఉన్నతాధికారులతో, ఛత్తీస్గఢ్ రాష్ట్ర మంత్రులతో సంబంధాల్లో ఉన్నట్టుగా జరిగిన పరిణామాల ద్వారా అర్థమవుతుంది. కగార్ యుద్ధ దాడుల్లో ప్రాణభీతి ఉన్నవారు ఎవరైనా లొంగిపోదలిస్తే లొంగిపోవచ్చు కానీ పార్టీకి విప్లవ ప్రజలకు చెందిన ఆయుధాల్ని శత్రువులకు అప్పగించకూడదని కోరారు. ఇది విప్లవద్రోహమే కాకుండా విప్లవ ప్రతి ఘాతకత అవుతుందని వారిని విప్లవ ప్రజలు శిక్షించక తప్పదు అని హెచ్చరించారు. సోను, సతీష్ లు శత్రువులకు సరెండర్ అయినా రేపు మరొకరు సరెండర్ అయినా, ఈ పార్టీ శత్రువుకు సరెండర్ కాదని దేశ ప్రజలకు హామీ ఇస్తుందన్నారు. వర్గాలు ఉన్నంతకాలం వర్గ పోరాటాలు వాటి ఉన్నత రూపాలుగా ప్రజా యుద్ధాలు కొనసాగడం తిరుగులేని చారిత్రక నియమమని, ఈ నియమాన్ని లొంగుబాట్లు మార్చలేవని తాత్కాలిక వెనుకంచలో సైతం విప్లవోద్యమ పురోగమనం కోసం కృషి చేయడానికి గొప్ప ఆత్మవిశ్వాసంతో, ధైర్య సాహసాలతో ముందుకు సాగుతాం అంతిమ విజయం ప్రజలదే అంటూ లేఖను విడుదల చేశారు.